


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

ఆదివారం 25 జనవరి 2026


# ప్రజల ప్రాణాలతో చెలగాటం!

- వంగిన స్తంభాలు  నేలపై కరెంటు తీగలు
- డబ్బులు ఇస్తేనే పనులు జరుగుతున్నాయన్న ఆరోపణలు
- మొరపెట్టుకున్నా స్పందించని లైన్మెన్లు, అధికారులు
- బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్న ప్రజల డిమాండ్
- కొండాపూర్ మండల వ్యాప్తంగా తీవ్ర విద్యుత్ సమస్యలు
- జిల్లా యంత్రాంగం తక్షణమే స్పందించాలని డిమాండ్



**కొండాపూర్ మేజర్ న్యూస్**

కొండాపూర్ మండలంలో విద్యుత్ శాఖ నిర్లక్ష్యం రోజురోజుకూ ప్రమాదకర స్థాయికి చేరుతోంది. మండలంలోని పలు గ్రామాల్లో వంగిపోయిన విద్యుత్ స్తంభాలు, నేలపై వేలాడుతున్న కరెంటు తీగలతో ప్రజలు నిత్యం ప్రాణభయంతో జీవించాల్సిన పరిస్థితి నెలకొంది. అనేక ప్రాంతాల్లో విద్యుత్



స్తంభాలు పూర్తిగా వంగిపోయి నెలల తరబడి అలాగే ఉండగా, కొన్ని చోట్ల కరెంటు తీగలు నేలను తాకుతూ ఉండటం తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది. చిన్నగా కాలుపెట్టినా విద్యుత్ షాక్ తగిలే పరిస్థితి ఉండటంతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావాలంటేనే భయపడుతున్నారు. ఇప్పటికే గతంలో పలు సందర్భాల్లో పశువులు కరెంటు షాక్‌తో మృతి చెందగా, మరికొందరు గ్రామస్తులు స్వల్పంగా గాయపడిన ఘటనలు కూడా చోటు చేసుకున్నాయని ప్రజలు చెబుతున్నారు. అయినా సంబంధిత అధికారులు మాత్రం పరిస్థితిని పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు బలంగా

మిగతా 2 లో..

# వైభవంగా రంగనాథ స్వామి కళ్యాణోత్సవం

## మంత్రి దామోదర ప్రత్యేక పూజలు



**అందోల్ మేజర్ న్యూస్:**

అందోల్ పట్టణంలోని ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన భూనీళా సమేత శ్రీ గోదా రంగనాథ స్వామి వారి కళ్యాణోత్సవంలో శనివారం అంగరంగ వైభవంగా జరిగింది. రంగనాథ కల్యాణ మహోత్సవానికి రాష్ట్ర వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ, సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సామాన్య భక్తులతో కలిసి కళ్యాణోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో తిలకించారు. అనంతరం శ్రీ రంగనాథ స్వామి



మిగతా 2 లో..

# మున్సిపల్ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి

మున్సిపల్ ఎన్నికలకు అధికారులందరూ సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు సూచించారు. శనివారం నర్సాపూర్ పట్టణ మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ ప్రక్రియ కొరకు ఎంపీడీవో

మిగతా 2 లో..

# గత పదేండ్ల బారాస పాలన దుబ్బాకకు పట్టిన అరిష్టం...

మెదక్ ఎంపీ రఘునందన్ రావు....

2 లో..

# అడవి బిడ్డల జాతరకు వేళాయె...

- కూటిగల్ లో కొలువుదీరనున్న సమ్మక్క-సారలమ్మ ...
- ఈనెల 28 నుంచి జాతర ప్రారంభం ....
- జాతరకు ఏర్పాట్లు పూర్తి....

**మద్దూర్/మేజర్ న్యూస్....**

మండలంలోని కూటిగల్ గ్రామంలో మినీ మేడారంగా ప్రసిద్ధి చెందింది. సుమారు 30 ఏళ్ల క్రితం ఊరికి దక్షిణ భాగంలోని పాటి గడ్డ లంకవనంలో సమ్మక్క సారక్కలు దర్శనమిచ్చారు. ఆనాటి నుంచి అమ్మవార్లు భక్తులచే విశేషంగా పూజలు అందుకుంటున్నారు. గత పది ఏళ్ల క్రితం గ్రామ పెద్దల ఆలోచన మేరకు గ్రామంలోని నల్లచెరువు సమీపంలో ఊరికి తూర్పు భాగాన గద్దెలను నిర్మించి సమ్మక్క సారలమ్మలతోపాటు జంపన్న, గోవిందరాజులను పున ప్రతిష్టించారు.



మిగతా 2 లో..

# రంజాన్ మాస ఏర్పాట్లపై చర్చించిన జిల్లా కలెక్టర్

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్.....



2 లో..

# మున్సిపల్ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి



(మొదటి పేజీ తరువాయి..)

కార్యాలయంలో ఆర్డీవో, తాహసిల్దార్ , ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. రానున్న మున్సిపల్ ఎన్నికల కోసం పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేసి సిద్ధంగా ఉండాలన్నారు. నామినేషన్ పక్రియ నుంచి ఎన్నికలు పూర్తి అయ్యే వరకు అప్రమత్తంగా ఉండి ,ఎన్నికల సంఘం నియమాల ప్రకారం ప్రశాంత వాతావరణంలో మునిపల్ ఎన్నికలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ మహిపాల్ రెడ్డి, స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్, ఏం పి డి ఓ...సిబ్బంది పాల్గొన్నారు.



# అడవి బిడ్డల జాతరకు వేళాయె...



(మొదటి పేజీ తరువాయి..)

భక్తులు కోరిన కోరికలు తీర్చే తల్లులుగా కోటికల్ సమ్మక్క సారలమ్మలు గా దర్శనమిస్తున్నారు. మేడారం నుంచి వచ్చే కోయ పూజారుల ఆధ్వర్యంలో నాలుగు రోజులపాటు జాతరను అంగరంగ వైభవంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. చేర్యాల ప్రాంతంలోని పెద్ద జాతరగా సమ్మక్క సారలమ్మల జాతర జరుగుతుంది. సమ్మక్క సారమ్మ జాతరకు ఉమ్మడి వరంగల్ కరీంనగర్,జిల్లాల నుంచి

28 నుంచి జాతర ప్రారంభం

ఈనెల 28 నుంచి సమ్మక్క సారలమ్మ జాతర ప్రారంభమై 31 న ముగుస్తుంది. 28న సారలమ్మ, పగిడిద్దరాజు గద్దెలకు చేరుకోవడం జరుగుతుంది. 29న సమ్మక్క తల్లి, గద్దెల మీదికి రావడం జరుగుతుంది, 30న వనదేవతలకు మొక్కులు, 31న సమ్మక్క సారలమ్మలు వనప్రవేశం చేయనున్నారు.

### జాతరకు అన్ని రకాల ఏర్పాట్లు..

*కుటిగల్, రెడ్యానాయక్ తండ గ్రామాల సర్పంచ్ లు దాసరం బాలకృష్ణ, రూపేష్ నాయక్ లు....*



సమ్మక్క సారమ్మ జాతరకు అన్ని ఏర్పాట్లు చేశాము. గద్దెల ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం తాగు నీరు మరు గుదొడ్లు వైద్య సదుపాయాలను ఏర్పాటు ఏర్పాటు చేయడం జరిగింది భక్తులకు ఇలాంటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నాం

# గత పదేండ్ల బారాస పాలన దుబ్బాకకు పట్టిన అరిష్టం...

దుబ్బాక మేజిర్ న్యూస్...



.గత పదేండ్ల బారాస పాలన దుబ్బాకకు పట్టిన అరిష్టమని దానితోపాటు ఈ రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో దుబ్బాక నియోజకవర్గం అన్ని రంగాల్లో వెనుకబడిందని మెదక్ ఎంపీ రఘునందన్ రావు విమర్శించారు. దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తానని పురపాలికలో పలు వార్డుల అభివృద్ధి కోసం తన ఎంపీ లాండ్స్ నుంచి రూ.70 లక్షల నిధులను కేటాయించినట్లు తెలిపారు.త్వరలో పురపాలిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో శనివారం దుబ్బాక పట్టణంలోని చత్రపతి శివాజీ సర్కిల్ నుంచి పురవీధుల గుండా పలు వార్డుల్లో భాజపా కార్యకర్తలతో నిర్వహించిన భాజపా విజయ్ సంకల్పయాత్ర లో ఆయన పాల్గొని మాట్లాడారు. తాను మూడేళ్ల పాటు ప్రతిపక్ష ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు దుబ్బాక అభివృద్ధి నిధుల కోసం ప్రభుత్వాలతో పోరాటం చేశానని గుర్తు చేశారు. పదేళ్లపాటు మెదక్ ఎంపీగా ఉండి ప్రస్తుత దుబ్బాక ఎమ్మెల్గా ఉన్న కొత్త ప్రభాకర్ రెడ్డి దుబ్బాక నియోజకవర్గానికి చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు.రాష్ట్రంలో ఫోన్ టాపింగ్కు సంబంధించి కొనసాగుతున్న సిట్ విచారణ తూతూ మంత్రంగా సాగుతోందన్నారు.రానున్న పురపాలిక ఎన్నికల్లో దుబ్బాక గడ్డపై భాజపా జెండా ఎగరడం ఖాయమని భాజపా అభ్యర్థులను అధిక సంఖ్యలో గెలిపించడం ద్వారా దుబ్బాక అభివృద్ధికి ప్రజలు చొరవ చూపాలన్నారు. ఆయన తో భాజపా నాయకులు అంబటి బాలేష్ గౌడ్ సుంకోజు ప్రవీణ్ శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ప్రాణాలతో చెలగాటం!

(మొదటి పేజీ తరువాయి..)

వినిపిస్తున్నాయి.ప్రజలు సమస్యలపై ఫిర్యాదు చేసినా, కొందరు లైన్మెన్లు "ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి" అన్న నిర్లక్ష్య వైఖరితో మాట్లాడుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదే సమయంలో డబ్బులు ఇస్తేనే పనులు జరుగుతున్నాయన్న ఆరోపణలు కూడా వెల్లువెత్తుతున్నాయి.ముఖ్యంగా పరీక్షల సమయం దగ్గరపడటంతో విద్యుత్ అంతరాయాలు, ప్రమాద భయం కారణంగా విద్యార్థులు సరిగా చదువుకోలేని పరిస్థితి నెలకొంది. తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే ఎప్పుడైనా పెద్ద ప్రమాదం జరిగే అవకాశముందని ప్రజలు హెచ్చరిస్తున్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వారిపై చర్యలు తీసుకుని, బాధ్యతగల అధికారులను నియమించాలని, జిల్లా కలెక్టర్ తక్షణమే జోక్యం చేసుకుని కొండాపూర్ మండలంలో విద్యుత్ వ్యవస్థను సమీక్షించి శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు

# వైభవంగా రంగనాథ స్వామి కళ్యాణోత్సవం

(మొదటి పేజీ తరువాయి..)

వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణమంతా రంగనాథుడి నామస్మరాలతో మార్మోగింది. భక్తులతో కిటకిటలాడుతూ ఆధ్యాత్మిక శోభతో వెల్లివిరిసింది. ఈ కార్యక్రమంలో మార్కెఫెడ్ డైరెక్టర్ జగన్మోహన్ రెడ్డి, ఎస్. కృష్ణారెడ్డి, చిట్టిబాబు, సురేందర్ గౌడ్,రామకృష్ణ, ప్రవీణ్, మున్నూరు కిషన్, ప్రదీప్ గౌడ్, భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ మాస ఏర్పాట్లపై చర్చించిన జిల్లా కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి..)

పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింల ప్రార్థనలకు ఇతర ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ హైమావతి అధికారులను ఆదేశించారు. శనివారం రోజున ఐడిఓసి సమావేశ మందిరంలో సంబంధిత అధికారులు ,ముస్లిం పెద్దలతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించి రానున్న రంజాన్ మాస ఏర్పాట్లపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 18 నుండి మార్చి 19 వరకు రంజాన్ మాసం కలదని అన్నారు. రంజాన్ మాసం ముస్లింలకు అతి పవిత్రమైన మాసం అని ఈ సమయంలో వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని మున్సిపాలిటీలు మరియు గ్రామాలలో గల మసీదులు, ఈద్గాల వద్ద పగడ్బందీ ఏర్పాట్లు చేయాలని అన్నారు. పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని, చెడిపోయిన అప్రోచ్ రోడ్లను సరిచేయాలని అన్నారు. నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని, అవసరమైన లైటింగ్ ఏర్పాటు చేయాలని, త్రాగునీరు సరఫరా అంతరాయం లేకుండా చేయాలని, గ్యాస్ సిలిండర్ లకు కొరత రాకుండా చూడాలని తెలిపారు. సాయంత్రం సమయాల్లో వారు షాపింగ్ చేసుకోవడానికి ట్రాఫిక్ సమస్యలు రాకుండా చూడాలని, వీధి కుక్కలు ఇక్కడ పడితే అక్కడ సంచరించకుండా వాటిని షెల్టర్ హోమ్లకు తరలించాలని చెప్పారు. శాంతిభద్రతలకు విగాథం కలగకుండా పోలీస్ రక్షణ చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. మసీదుల సమీపంలో ఏవైనా నిర్మాణంలో రహదారులు ఉంటే వాటిని త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ కుశాల్కర్, డిఆర్ఓ మరియు డిస్టిక్ మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ నాగరాజమ్మ, సిద్దిపేట ఆర్డీవో సదానందం, డిపిఓ రవీందర్, జిల్లా పౌరసరఫరాల అధికారి తనూజ, డిఎం హెచ్ ఓ డాక్టర్ ధనరాజ్, జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల కమిషనర్లు, విద్యుత్ శాఖ అధికారులు, జిల్లాలోని అన్ని ప్రాంతాల నుండి వచ్చిన ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# నైపుణ్యాభివృద్ధే భవితకు భరోసా

## గీతం ఆతిథ్య ఉపన్యాసంలో స్పష్టీకరించిన సీనియర్ డేటా సైంటిస్ట్ ప్రవీణ్ కుమార్



**పటాన్ చెరు మేజర్ న్యూస్....**

పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా కృత్రిమ మేధస్సు, డేటా సైన్సులో నైపుణ్యాభివృద్ధి సాధించాలని, అప్పుడు ఉద్యోగాలే మనను వెతుక్కుంటూ వస్తాయని ఆమ్జెన్ ఇండియా సీనియర్ డేటా సైంటిస్ట్, ఏఐ లీడ్ ప్రవీణ్ కుమార్ అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని గణితం, గణాంకాల విభాగం ఆధ్వర్యంలో 'నేర్చుకోవడానికి, నిర్మించడానికి, వినియోగించడానికి అవసరమైన కృత్రిమ మేధస్సు ప్రాథమికాంశాలు' అనే అంశంపై శనివారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు.డేటా సైన్స్, అనలిటిక్స్, కృత్రిమ మేధస్సులో దాదాపు 14 ఏళ్లకు పైగా ఆయనకున్న పరిశ్రమ అనుభవాన్ని ఉపయోగించి, ప్రవీణ్ కుమార్ వాస్తవ ప్రపంచంలో కృత్రిమ మేధస్సు పరిష్కారాలను నేర్చుకోవడం, నిర్మించడం, వినియోగించుకోవడంపై ఆచరణాత్మక విధానాలతో కూడిన విలువైన అంతర్దృష్టులను పంచుకున్నారు. పరిశ్రమ అంచనాలు, ఆరోగ్య సంరక్షణ, కేంద్రీకృత కృత్రిమ మేధస్సు వినియోగం, జనరేటివ్ ఏఐలో ఉద్భవిస్తున్న ధోరణులను ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. ఇది విద్యార్థులకు ఆ రంగంలో ప్రస్తుత, భవిష్యత్తు అవకాశాలపై స్పష్టమైన దృక్పథాన్ని ఏర్పరచింది.ఈ కార్యక్రమంలో గీతం, ఇతర కళాశాలల ఎమ్మెస్సీ డేటా సైన్స్ విద్యార్థులు, పలువురు అధ్యాపకులు దాదాపు 300 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ బీ.ఎం.నాయుడు, ప్రిన్సిపాల్ డాక్టర్ మోతహర్ రెజా హాజరయ్యారు. పరిశ్రమ-విద్యా సహకారాన్ని బలోపేతం చేయడంలో గీతం నిబద్ధతను వారు ప్రోత్సహించారు. ఈ ఆతిథ్య ఉపన్యాస కార్యక్రమాన్ని గణిత, గణాంక విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డి.మల్లికార్జునరెడ్డి సమన్వయం చేశారు.



# అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు

**రామచంద్రపురం మేజర్ న్యూస్**

పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని భారతి నగర్



డివిజన్లో రూ.10 కోట్లకు పైగా వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలు కన్యకా పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమాలకు హైదరాబాద్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.





జీహెచ్ఎంసీ కమిషనర్ శ్రీ ఆర్.వి. కర్ణన్ , జోనల్ కమిషనర్ హేమంత్ , మాజీ ప్రోటెం చైర్మన్ భూపాల్ రెడ్డి , గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అంజి రెడ్డి ,పటాన్చెరు నియోజకవర్గం బి.ఆర్.ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ రెడ్డి , భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి సింధు ఆదర్శ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమాల్లో భాగంగా బొంబాయి కాలనీ, కన్యకా పరమేశ్వరి ఆలయం సమీపంలో రూ.5.77 కోట్ల వ్యయంతో నిర్మించిన 104 దుకాణాల బజార్ను ప్రారంభించారు. ఈ బజార్ ద్వారా స్థానికులకు నిత్యావసరాలు సులభంగా అందుబాటులోకి రానున్నాయి.అలాగే బొంబాయి కాలనీలో రూ.2.47 కోట్ల వ్యయంతో నిర్మించిన ఫంక్షన్ హాల్ను ప్రారంభించారు. ఈ ఫంక్షన్ హాల్ పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు వివాహాలు, శుభకార్యాలు నిర్వహించుకోవడానికి ఉపయోగకరంగా ఉంటుంది.ఇక ఎంఐజీ కాలనీ, వాటర్ ట్యాంక్ సమీపంలో రూ.1.20 కోట్ల వ్యయంతో నిర్మించనున్న కమ్యూనిటీ హాల్కు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, భారతి నగర్ డివిజన్నీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా జీహెచ్ఎంసీ పనిచేస్తున్నామని తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను మరింత విస్తరించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్ గారు, రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్పా యాదవ్ గారు, మాజీ కార్పొరేటర్ అంజయ్య రామచంద్రాపురం మాజీ సర్పంచ్ రాజేశ్వర్ రెడ్డి , బి.ఆర్.ఎస్ నాయకులు, కార్యకర్తలు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, మహిళా బి.ఆర్.ఎస్ విభాగం తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్సీ ఆఫీసుకు ఫ్యాన్ల విరాళం



**మునిపల్లి మేజర్ న్యూస్ :**

కొమ్మూరి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గల్ల సంతోషమ్మ ఆధ్వర్యంలో మునిపల్లి మండలంలోని ఎమ్మార్సీ కార్యాలయానికి నాలుగు ఫ్యాన్లను శనివారం నాడు ఎంఈఓ భీంసింగ్ చేతుల మీదుగా విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా ఎంఈఓ భీమ్ సింగ్ ట్రస్ట్ ప్రతినిధులైన శ్రీనివాస్ , సం తోషమ్మ దంపతులను అభినందించి ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో నిర్వహించాలన్నారు. అనంతరం ట్రస్ట్ ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు నీలి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి గల్ల సంతోషమ్మ, నాయకులు గోవర్ధన్ పాల్గొ న్నారు.

## సాయి కృష్ణవేణి పాఠశాలలో సైన్స్ ఫెయిర్

**అందోల్ మేజర్ న్యూస్:**



సాయి కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో శనివారం సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. స్థానిక పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన సైన్స్ ఫెయిర్ ను అందోల్ మండల విద్యాధికారి బండి కృష్ణ ప్రారంభించారు. పాఠశాల చెందిన పలువురు విద్యార్థులు సుమారుగా 85 ప్రదర్శన నమూనాలను తయారుచేశారు. ప్రదర్శన నమూనాల వద్దకు వచ్చిన అతిథులకు విద్యార్థులు వాటి గురించి చక్కగా వివరించారు. చక్కటి ప్రదర్శనలు తయారుచేసిన విద్యార్థులకు మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులను ప్రధానం చేశారు. ఈ సైన్స్ ఫెయిర్ కు పట్టణానికి చెందిన పలు పాఠశాలల యాజమాన్యాలు వచ్చి పరిశీలించారు. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రదర్శనలను తిలకించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ వెంకటేశం, సి ఆర్ టి విష్ణువర్ధన్ రెడ్డి, పాఠశాల అధ్యాపక బృందం అరుణ్, వివేక్, రాజేందర్, శివ, సురేష్, సవిత, సునీత, సంఘమిత్ర తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు సొంత డబ్బుతో స్పోర్ట్స్ డ్రెస్ పంపిణీ చేసిన సర్పంచ్ షబానా నాజ్ మహబూబ్ పటేల్

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని మామిడిపల్లి గ్రామంలో శనివారం నాడు ఎంపీపీ ఎస్ పాఠశాల నూతన ఫ్రీ ప్రైమరీ ప్రారంభం అనంతరం గ్రామ సర్పంచ్ షబానా నాజ్ మహబూబ్ పటేల్ స్వంత ఖర్చులతో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ లు పంపిణి, ఫ్రీ ప్రైమరి నూతన డిజిటల్ క్లాస్ రూమ్ ప్రారంభోత్సవం, అక్షయ పాత్ర అన్నం పిల్లలకు వడ్డించి అధికారులు భోజనం రుచి చూశారు. ఈయొక్క కార్యక్రమం లో ఎంపిడిఓ షరీఫ్, ఎంఈఓ మానయ్య, కర్చల్ కంప్లెక్స్ హెచ్ఎం నర్సింలు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనసూయ దేవి, మాజీ పిఎసియస్ చైర్మన్ నజీర్, పటేల్ బగిలి సమీర్ వార్డ్ సభ్యులు, గ్రామస్తులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.



# మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షునిగా ఒగ్గు శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నిక



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

సదాశివపేట మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షునిగా వెంకటాపూర్ సర్పంచ్ ఒగ్గు శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం జరిగిన సమావేశంలో సర్పంచులు అందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సి డి సి చైర్మన్ గడీల రామ్ రెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షులు సిద్ధన్న వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు. ఎన్నికైన వారిలో వర్కింగ్ ప్రెసిడెంట్ గా చందాపూర్ సర్పంచ్ మల్లికార్జున్, వైస్ ప్రెసిడెంట్లుగా ఆత్మకూర్ సర్పంచ్ వడ్ల నికిత బింబాదరచారి, మాచిరెడ్డిపల్లి సర్పంచ్ మోహన్ గౌడ్, మద్దికుంట సర్పంచ్ దేవుల, జనరల్ సెక్రెటరీగా రేజింతల్ సర్పంచ్ ఆశిరెడ్డి, జాయింట్ సెక్రటరీలుగా ఎంకేపల్లి సర్పంచ్ దుర్గయ్య, మిల్గిరి పేట్ సర్పంచ్ షాబుద్దీన్, నాగులపల్లి సర్పంచ్ విజయలక్ష్మి, ట్రెజరర్ గా ఇబ్రాహీంబాద్ సర్పంచ్ అనిత శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా నిజాంపూర్ సర్పంచ్ తులసి సత్యనారాయణ, నంది కంది సర్పంచ్ స్రవంతి విజయభాస్కర్, పొట్టి పల్లి సర్పంచ్ గొల్ల రాములమ్మ లక్ష్మణ్, ఎల్లారం సర్పంచ్ మల్లేశం, తంగేడుపల్లి సర్పంచ్ శేఖర్, కంబాలపల్లి సర్పంచ్ భారతమ్మ, ముఖ్య సలహాదారులుగా సూరారం సర్పంచ్ మగ్దూం పటేల్, ఆరూర్ సర్పంచ్ లావణ్య మధు, ముబారక్ పూర్(బి) సర్పంచ్ శంకరయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సి డీ సి చైర్మన్ గడిల రాంరెడ్డి మాట్లాడుతూ సదాశివపేట మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు కట్టుబడి ఉన్నామని, ప్రతి గ్రామాన్ని అభివృద్ధి దిశగా పరుగులు పెట్టించేందుకు టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి తమకు అండగా ఉన్నారని ఆయన అన్నారు.

# మామిడిపల్లి గ్రామంలో పూర్వ ప్రాథమిక పాఠశాలను ప్రారంభించిన మండల విద్యాధికారిగ్రామ సర్పంచ్



**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని మామిడిపల్లి గ్రామంలో ఎంపీపీ ఎస్ పాఠశాలలో నూతన ప్రీప్రైమరీ స్కూల్ ప్రారంభం పిల్లల విద్యకు బలమైన పునాది వేసే లక్ష్యంతో ఎంపీపీ ఎస్ మామిడిపల్లి పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రీప్రైమరీ స్కూల్ను శనివారం నాడు ఘనంగా ప్రారంభించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ టీ.మాన్యయ్య కాంప్లెక్స్ ప్రాధనోపాధ్యాయులు జీ.నర్సిములు. సర్పంచ్ షబానాచ్ మహబూబ్ పటేల్ హాజరై పాఠశాల అభివృద్ధిపై మాట్లాడారు. అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్.అనసూయ దేవి, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్స్, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రీప్రైమరీ విభాగంలో చిన్నారులకు ప్లే వే పద్ధతి, కార్యాచరణ ఆధారిత బోధన, ఆనందభరితమైన శిశుహిత వాతావరణం ద్వారా విద్య అందించనున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. చిన్నారుల మేధస్సు, సృజనాత్మకత, నైతిక విలువలు పెంపొందించడమే ఈ స్కూల్ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ నూతన ప్రీప్రైమరీ స్కూల్ ప్రారంభంతో మామిడిపల్లి గ్రామంలోని చిన్నారులకు నాణ్యమైన ప్రాథమిక విద్య అందుబాటులోకి రావడం సంతోషకరమని గ్రామ ప్రజలు అభిప్రాయపడ్డారు. ఈ యొక్క కార్యక్రమంలో ఎంఈఓ, మానయ్య, గ్రామ సర్పంచ్ షబానా నాజ్ మహబూబ్ పటేల్, ఎంపీడీవో, ఎంఎం షరీఫ్, గ్రామ వార్డు మెంబర్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాంప్లెక్స్ హెచ్ఎంలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు



# నేడు 17వ వార్డు సమస్యలపై దృష్టి సారించిన ఆర్కే ఫౌండేషన్



**జిన్నారం మేజర్ న్యూస్:**

గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డు లక్ష్మీపతి గూడెంలో నెలకొన్న సమస్యలపై ఆర్కే ఫౌండేషన్ చైర్మన్ టిఆర్ఎస్ నాయకులు దండే రమాకాంత్ దృష్టి సారించనున్నారు. ఈ మేరకు ఆదివారం వార్డులో పర్యటించి నేరుగా సమస్యలు తెలుసుకునే ప్రయత్నం చేయనున్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రజా సమస్యల పరిష్కారానికి తన సంపూర్ణ సహకారాన్ని అందిస్తానని ఆయన ఈ పర్యటన ద్వారా తెలియజేయనున్నారు. ఆర్కే ఫౌండేషన్ స్థాపించి సామాజిక సేవా కార్యక్రమాలను చేపడుతూ ఆయన ముందుకు వెళ్తున్నారు. ఈ క్రమంలోనే లక్ష్మీపతి గూడెంలో ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి సంపూర్ణ సహకారం అందించేందుకు ఆయన సిద్ధమయ్యారు.

# కవి, ఉపాధ్యాయుడు మొగిలి మాలకు ఘన సన్మానం

**జిన్నారం మేజర్ న్యూస్:**



జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని కొడకంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు కవి మొగిలి మాలను ఇందిరా ఆర్ట్స్ ఫౌండేషన్ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. నగరంలో జరిగిన సినీ నటుడు శోభన్ బాబు జన్మదిన వేడుకల సందర్భంగా నిర్వహించిన సినీ గాన లహరి కార్యక్రమంలో జూనియర్ సింగర్ గా పాల్గొనడమే కాకుండా నటభూషణ శోభన్ బాబు టాలెంట్ సినీ అవార్డు 2026 ను హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి చేతుల మీదుగా సన్మాన జ్ఞాపికను మొగిలి మాల అందుకున్నారు. సన్మానం పొందడంపై ఆయన సంతోషం వ్యక్తం చేస్తూ నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో నిర్వాహకులు, ప్రముఖులు ఔత్సాహిక సాహితీవేత్తలు, కళాకారులు పాల్గొన్నారు.

# నేడు బాలాజీ నగర్ లో ఉచిత వైద్య శిబిరం

**జిన్నారం మేజర్ న్యూస్:**

బొల్లారం డివిజన్ పరిధిలోని బాలాజీ నగర్ లో నేడు శుభకర ఆసుపత్రి ఆధ్వర్యంలో మాజీ కౌన్సిలర్ గుండ్ల సుజాత మహేందర్ రెడ్డి సౌజన్యంతో స్థానిక గణేష్ మండపం వద్ద ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు గుండ్ల సుజాత మహేందర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పేద మధ్యతరగతి ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తూ ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. శిబిరంలో వైద్య నిపుణులు అందించే సాధారణ వైద్య పరీక్షలతో పాటు ఈసీజీ పరీక్షలు కూడా పొందుతూ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరారు.

# కబ్జాల నుంచి పార్క్ స్థలాలను రక్షించండి

## కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుండ్ల మహేందర్ రెడ్డి

### కబ్జా నుంచి పార్క్ స్థలం రక్షించిన టౌన్ ప్లానింగ్ సిబ్బంది

**జిన్నారం మేజర్ న్యూస్:**



బొల్లారం డివిజన్ పరిధిలోని ఎన్రిచ్ ఏరియాకు కేటాయించిన సర్వే సంఖ్య 84 పార్క్ స్థలంని కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్థానిక కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుండ్ల మహేందర్ రెడ్డి అన్నారు. సర్వే నెంబర్ 84 లోని ఎన్రిచ్ పార్కు స్థలంలో అక్రమంగా రోడ్డు నిర్మించారని ఫిర్యాదు చేసిన నేపథ్యంలో టౌన్ ప్లానింగ్ సిబ్బంది పరిశీలించారు. డిప్యూటీ కమిషనర్ డి.ప్రదీప్ కుమార్ ఆదేశాల మేరకు అక్రమంగా వేసిన రోడ్డును జెసిబి తో ట్రెంచ్ చర్యలు చేపట్టారు. ఖాళీగా ఉన్న పార్క్ స్థలాలు కబ్జాకు గురవుతున్నాయని వాటిని పకడ్బందీ చర్యలతో రక్షించి భావితరాలకు ఉపయోగపడే విధంగా సంరక్షించాలని గుండ్ల మహేందర్ రెడ్డి అధికారులను విజ్ఞప్తి చేశారు. పాక్షిక చర్యలతో పార్క్ స్థలాలు కబ్జాకు గురయ్యే అవకాశాలు ఉన్నాయని సూచించారు. కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ సిబ్బంది దినేష్, రవి, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

# రాఘవపూర్ సరస్వతి ఆలయంలో..జన జాతర..

## వైభవంగా వెంకటేశ్వర స్వామివారి కళ్యాణం



**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్ :**
సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండలం రాఘవపూర్ గ్రామ శివారులోని సిద్ధి సరస్వతి పంచవటి క్షేత్రం భక్తుల దర్శనాలతో కిక్కిరిసిపోయింది. ఇందులో భాగంగా శనివారం ఉదయం స్వామివారి డోలోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించిన అనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ్యాన్ని పురోహితులు వైభవోపేతంగా నిర్వహించారు. ఈ కళ్యాణంలో తెలంగాణ తోపాటు కర్ణాటక, మహారాష్ట్రాలకు చెందిన భక్తులు అధిక సంఖ్య లో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. అలాగే తెలంగాణతో పాటు కర్ణాటక మహారాష్ట్ర ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి క్షేత్రంలోని జ్యోతిర్లింగాలు సాయిబాబా వెంక టేశ్వర స్వామి సూర్య భగవాన్ ఆలయాలను సంద ర్శించి భక్తులు ప్రత్యేక పూజలు చేసి దర్శిం చుకున్నారు. జాతర సందర్భంగా వివిధ ప్రాంతాల నుం చి జనాలు తం డోప తండాలుగా తరలివచ్చి జన జాతర మాది రిగా భక్తులు వచ్చి వారిమొక్కులు మొక్కుకొని తీర్చుకున్నారు. జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ పీఠాధిపతి కాశీనాథ్ బాబా ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అలాగే ఆలయం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా హద్నూర్ ఎస్ఐ సుజిత్ ఆధ్వర్యంలో భారీగా పోలీసు బందో బస్తును ఏర్పాటు చేశారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే...



**బెజ్జంకి,మేజర్ న్యూస్:**
మండలంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు శనివారం ఎమ్మెల్యే,టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ కవ్వంపల్లి సత్యనారాయణ స్థానిక ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ నాయకులతో కలిసి శంకుస్థాపనలు చేశారు.తోటపల్లి గ్రామంలో ఎల్లమ్మ ఆలయ ఆవరణంలో భక్తులకు నీటి సౌకర్యం కల్పించాలని గౌడ కులస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా ఎమ్మెల్యే స్పందించి సొంత ఖర్చులతో నూతన బోరును ఏర్పాటు చేసి శనివారం ప్రారంభించారు.గాగిల్లాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో రూ.10లక్షల నిధులతో నిర్మించనున్న ప్రహరీ గోడ నిర్మాణ పనులకు,బెజ్జంకి క్రాసింగ్ గ్రామంలో రూ.10లక్షలతో మహిళా సంఘ భవన నిర్మాణం పనులకు అలాగే పోతారం గ్రామంలో మహిళా సమాఖ్య భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కవ్వంపల్లి శంకుస్థాపన చేశారు.అనంతరం పోతారంలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల గృహప్రవేశానికి హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్,మండలాధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ పులి కృష్ణ,వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు గూడెల్లి శ్రీకాంత్,వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కరవేణి పోచయ్య, సర్పంచులు ఎర్రల జానకి,అశ్విని,చిట్టెంపల్లి రవళి,సింగిరెడ్డి రాజిరెడ్డి, ఆయా గ్రామాల ఉపసర్పంచులు,వార్డు సభ్యులు,కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యలపై స్పెషల్ డ్రైవ్

**మేజర్ న్యూస్, కొండపాక :**



దుద్దెడ గ్రామపంచాయతీ పరిధిలో విద్యుత్ సమస్యలపై గ్రామ సర్పంచ్ మిద్దె శివకుమార్ తో కలిసి శనివారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించినట్లు కొండపాక మండల ఏ ఈ సత్యం తెలిపారు. గ్రామంలో కొన్ని స్తంభాలు ప్రమాదకరంగా ఉన్నాయని, మరికొన్ని నివాసాలను ఆనుకుని ఉన్నాయని గ్రామ సర్పంచ్ తమ దృష్టికి తీసుకురావడంతో వాటిని పరిశీలించడం జరిగిందని తెలిపారు. సర్పంచ్ శివకుమార్ మాట్లాడుతూ... గ్రామపంచాయతీ పరిధిలో విద్యుత్ సమస్యలపై ఫిర్యాదులు వచ్చాయని వాటిని ఏ ఈ తో కలిసి పరిశీలించడం జరిగిందన్నారు. విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లగా ప్రతి వార్డులో ఉన్న సమస్యలను నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు నవీద్, గొడుగురాజు, గున్నాల నరేష్, ఎఎల్ఎం మల్లేశం, ఆర్టిజన్ రమేష్ లు పాల్గొన్నారు.



# చేనేత కార్మికుల రుణ మాఫీ.....

**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్....**
చేనేత కార్మికులు వారి వృత్తికి సంబంధించి మూలదనం నిమిత్తం వివిధ బ్యాంకుల ద్వారా 1 ఏప్రిల్ 2017 నుండి 31 మార్చ్ 2024 వరకు తీసుకున్న ఋణాలని రాష్ట్ర ప్రభుత్వం చేనేత ఋణ మాఫీ పథకం ద్వారా చేనేత కార్మికుల రుణాలను మాఫీ చేసిందని చేనేత, జౌళి శాఖ జిల్లా సహాయ సంచాలకులు సాగర్ శనివారం రోజున పత్రికా ప్రకటనలో తెలిపారు.ఈ పథకంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం సిద్దిపేట జిల్లాలో మొత్తం (7) మంది చేనేత కార్మికులకు రూ 5.00 లక్షల రూపాయలు నిధులు విడుదల చేసి చేనేత కార్మికుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని తెలిపారు.

# మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటి



**బీఆర్ఎస్ శ్రేణులకు కేటీఆర్ సూచన**

**మునిపల్లి, సూర్య మేజర్ న్యూస్:**
త్వరలో జరుగనున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థులను గెలిపించి బీఆర్ఎస్ సత్తా చాటాలి చేసి చూపించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఇందులో భాగంగానే సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలానికి చెందిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు , పీఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పైతర సాయికుమార్ శనివారం తెలంగాణ భవన్ లో కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా అందోల్- జోగిపేట మున్సిపాలిటీలో గులాబీ జెండా ఎగర వేసేలా అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ ఆధ్వర్యంలో ప్రతి కార్యకర్త పని చేయాలని సూచించారు. కేటీఆర్ ను కలిసిన వారిలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# వాటర్ ట్యాంక్ పైప్ లైన్ లీకేజీ సీసీ రోడ్డుపై నీటి వృధా

**జిన్నారం మేజర్ న్యూస్:**



జిన్నారం మున్సిపల్ లోని లైబ్రరీ నుంచి పోచమ్మ కుంట వెళ్లే మార్గంలోని సిసి రోడ్డుపై గత రెండు నెలలుగా వాటర్ ట్యాంక్ పైప్లైన్ లీకేజీ తో నీరు వృధాగా పారుతుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రెండు నెలలుగా పాత వాటర్ ట్యాంక్ సమీపంలో సిసి రోడ్డు మధ్యభాగంలో నీరు లీకేజీలు జరిగి బురదగా మారుతున్న కనీసం మున్సిపల్ యంత్రాంగం పట్టించు కోవడంలేదని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిత్యవసరాలకు సరఫరా చేసే నీరు వృధాగా రోడ్డుపై రెండు చోట్ల లీకేజీ తో పారుతుండడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా కమిషనర్ దృష్టి సారించి లీకేజీలను అరికట్టాలని స్థానికులు, వాహనదారులు, బాటసారులు కోరుతున్నారు.

# ఎమ్మార్సీ ఆఫీసుకు ఫ్యాన్ల విరాళం

**మునిపల్లి మేజర్ న్యూస్ :**
కొమ్మూరి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గల్ల సంతోషమ్మ ఆధ్వర్యంలో మునిపల్లి మండలంలోని ఎమ్మార్సీ కార్యాలయానికి నాలుగు ఫ్యాన్లను శనివారం నాడు ఎంఈఓ భీంసింగ్ చేతుల మీదుగా విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ భీమ్ సింగ్ ట్రస్ట్ ప్రతినిధులైన శ్రీనివాస్ , సంతోషమ్మ దంపతులను అభినందించి ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో నిర్వహించాలన్నారు. అనంతరం ట్రస్ట్ ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు నీలి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి గల్ల సంతోషమ్మ, నాయకులు గోవర్ధన్ పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి....

**మద్దూర్ మేజర్ న్యూస్....**
పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మద్దూర్ గ్రామ సర్పంచ్ దామెర మల్లేశం అన్నారు. శనివారం మద్దూరు మండల కేంద్రంలోని బ్యాంకు నుండి బస్టాండ్ పశువుల ఆసుపత్రి వరకు రోడ్డును శుభ్రం చేసి రోడ్డుకు ఇరువైపులా శ్రమదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు ఇంటి పరిసరాలతో చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి ఎంపీఓ వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ షకిల్ అహ్మద్, వార్డు సభ్యులు ముక్క ప్రతిజ్ఞ, చిలుక మంజుల, అల్ల శ్రీకాంత్, కాజా మొయినుద్దీన్, బోయిని రాంబాబు, కోడిపల్లి సురేష్, గ్రామ ప్రజలు, భాస్కర్, పిడిశెట్టి గౌరీశ, షరీఫ్, జై ఎంపిటిసి బూరుగు నరసింహులు, మాల మహానాడు అధ్యక్షులు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# తూప్రాన్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ జెండా ఎగరేస్తాం



## గజ్వేల్ ఇన్చార్జి ప్రతాపరెడ్డి.

**తూప్రాన్ మేజర్ న్యూస్**

తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని. బ్రాహ్మణపల్లి లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి ఎన్నికలకు వెళ్లాలని హామీలు అమలు చేయకుండా వారికి ఓటు అడిగి హక్కు లేదని బి ఆర్ ఎస్ గజ్వేల్ఇంచార్జి ప్రతాప్ రెడ్డి అన్నారు. తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన బిజెపి కాంగ్రెస్ నాయకులు యువకులు మహిళలు పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీలో చేరిన సందర్భంగా మాట్లాడారు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధి సంక్షేమానికి ఆకర్షితులై గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.వారికి గులాబీ కండువా వేసి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి వివేక్ వెంకటస్వామి తూప్రాన్ పర్యటనకు వచ్చినప్పుడు తూప్రాన్ పట్టణం ఏమీ అభివృద్ధి జరగలేదని అబద్ధాలు చెప్పడం హాస్యాస్పదమన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తూప్రాన్ పట్టణానికి చేసిన అభివృద్ధి కాంగ్రెస్ మంత్రి వివేక్ వెంకటస్వామి కి కనిపించకపోతే కెసిఆర్ హయాంలో ప్రవేశపెట్టిన కంటి వెలుగు పథకంలో చికిత్స చేయించుకోండి కంటి వెలుగు అద్దాలు ధరించుకొని వస్తే తూప్రాన్ లో జరిగిన అభివృద్ధిని చూపిస్తామన్నారు .కెసిఆర్ హయాంలో తూప్రాన్ పట్టణాన్ని రెవిన్యూ డివిజన్ గా మార్చడం,
తూప్రాన్ పట్టణంలో 50 పడకల ఆసుపత్రి నిర్మాణం, డబుల్ బెడ్ రూంల నిర్మాణం, వెజ్ నాన్ వెజ్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్, మున్సిపల్ భవనము, రోడ్డు డివైడర్ మధ్యలో సెంట్రల్ లైటింగ్ మీడియన్, ఆర్ అండ్ బి అతిథిగృహం, ప్రతి గల్లీకి సిసి రోడ్లు, పెద్ద చెరువు కట్టను మినీ ట్యాంక్ బండ్ గా మార్చడం, తూప్రాన్ పట్టణ ప్రకృతి వనం, మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి సురక్షితమైన స్వచ్ఛమైన త్రాగునీరు ఇవ్వడం, రైతు సంక్షేమం కోసం అధునాతమైన వ్యవసాయ మార్కెట్ యార్డ్ మరియు గోదాముల నిర్మాణం, సబ్ రిజిస్టర్ కార్యాలయ నిర్మాణం, తూప్రాన్ పట్టణంలోని జంక్షన్ల సుందరీకరణ, అధునాతన హంగులతో వైకుంఠధామ నిర్మాణం, ఇలా చెప్పుకుంటూ పోతే చాలా అభివృద్ధి కార్యక్రమాలు దాదాపు 200 కోట్ల రూపాయలకు పైగా కేసీఆర్ తూప్రాన్ పట్టణంలో చేసి తూప్రాన్ మున్సిపాలిటీ యొక్క రూపురేఖలను మార్చిన ఘనత కేసిఆర్ ది అన్నారు. అది తెలువక వివేక్ వెంకటస్వామి తమ గత చరిత్ర మరిచి అభివృద్ధి జరగలేదని చెప్పడం చాలా దారుణమని మండిపడ్డారు. ఇప్పటికైనా అబద్ధాలు అసత్యాలు ప్రచారాలు చేయడం మానుకోవాలన్నారు. తూప్రాన్ పర్యటనకు వచ్చినప్పుడు తూప్రాన్ పట్టణ ప్రజలతో అడ్డుకుంటామని మంత్రి వివేక్ వెంకటస్వామిని హెచ్చరించారు .కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో పూర్తిగా విఫలమైందన్నారు, కళ్యాణ లక్ష్మి తుల బంగారం, విద్యార్థులకు స్కూటీల పంపిణీ, మహిళలకు 2500 రూపాయలు, రైతుబంధు ఇవ్వడంలో, రైతు చేయకపోవడం, రెండు వేల పెన్షన్ 4000 ఇవ్వకపోవడం, రైతులకు సకాలంలో విత్తనాలు ఎరువులు సరఫరా చేయడంలో విఫలం, రైతులకు సాగునీరు అందించడంలో విఫలం, రైతులకు 24 గంటల కరెంటు ఇవ్వడంలో ఇలా చెప్పుకుంటూ పోతే కాంగ్రెస్ ప్రభుత్వం అన్నింటిలో వైఫల్యం చెందిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ 70 సంవత్సరాలు పరిపాలన కాలంలో అభివృద్ధి శూన్యం అన్నారు .రైతులకు 24 గంటల కరెంటు లేక, ఎరువులు లేక విత్తనాలు లేక, గిట్టుబాటు ధరలు లేక గత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆత్మహత్యలు జరిగేవని, నడవడానికి కూడా సరియైన రోడ్డు లేక ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం లో ఇబ్బంది పడ్డ రోజులు వివేక్ వెంకటస్వామి మరిచారని కాంగ్రెస్ పార్టీ అంటేనే అవినీతి అక్రమాలని కబ్జాలు అని అబద్ధాలు అసత్యాలు అని తెలిపారు ప్రజలు మీరు చెప్పే మాటలను ఎవరు నెంబర్ అనిఅన్నారు .కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాల కాలంలో తూప్రాన్ లో మీరు చేసిన అభివృద్ధి ఏమిటని మీరు మంజూరు చేసిన నిధులు ఎన్ని అని మంత్రి వివేక్ వెంకటస్వామిని ప్రశ్నించారు. గతంలోని కెసిఆర్ ప్రభుత్వం తూప్రాన్ పట్టణ అభివృద్ధికి 12 కోట్ల రూపాయలు మంజూరు చేసే మీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 12 కోట్ల రూపాయలను రద్దుచేసి తూప్రాన్ మున్సిపాలిటీ అభివృద్ధిని అడ్డుకున్నది మీ కాంగ్రెస్ పార్టీ కాదా అని ప్రశ్నించారు . రెండు సంవత్సరాల కాలంలో తూప్రాన్ పట్టణంలో అవినీతి నాయకులు టాక్స్ ల పేరిట టాక్స్ రుసుమును పెంచి గృహ నిర్మాణాలు చేసుకున్న వారి నుంచి వసూలు చేసి తూప్రాన్ మున్సిపాలిటీలో భారీ అవినీతి కార్యక్రమాలు చేశారని తెలిపారు. రాబోయే రోజులలో వడ్డీతో కలిపి అన్ని వసూలు చేస్తామని కాంగ్రెస్ నాయకులను హెచ్చరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో పూర్తిగా వైఫల్యం చెందిందని ఎన్నికల సందర్భంగా ఇందిరమ్మ చీరలు పంపించేస్తున్నారని విమర్శించారు. గత రెండు సంవత్సరాలలో ఎందుకు పంచలేదని కేవలం ఎన్నికలు వస్తే మాత్రమే రైతుబంధు ఇందిరమ్మ చీరలు, క్రిస్టియన్ గిఫ్ట్ రంజాన్, తోఫాలు ఇలాంటివి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎలక్షన్లు వస్తే మాత్రమే గుర్తుకు వస్తాయని ఎ ఎద్దవా చేశారు . కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో చెప్పిన ఆ మీద బాకీ కార్డును ప్రదర్శించారు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేసిన తర్వాత ఓటు అడగడానికి రావాలని డిమాండ్ చేశారు. తూప్రాన్ పట్టణ ప్రజలు చాలా చైతన్యవంతులని మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ బిజెపి పార్టీలను ఓటు రూపంలో బొంద పెడతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ మున్సిపాలిటీ అబ్జర్వర్ మచ్చ వేణుగోపాల్ రెడ్డి, మాజీ తొలి చైర్మన్ బొంది రవీందర్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు సతీష్ చారి మాజీ ఎంపీపీ హరికృష్ణ, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బాబుల్ రెడ్డి, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డి, అర్జున్ వీరేష్ సులోచన నాయకుల తదితరులు ఉన్నారు. బ్రాహ్మణపల్లి పడాలపల్లి గ్రామానికి చెందిన వందమంది బిఆర్ఎస్ పార్టీలు చేరారు.

# ప్రతీ కుటుంబానికి ఆడపిల్ల ఒక గిఫ్ట్ లాంటిది

## బాలికల హక్కులను పరిరక్షించాలిలి

## ఉజ్వల తో బాలికల అభ్యున్నతికి కృషి.

## జిల్లా అదనపు ఎస్పీ మహేందర్.



**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...**

.ఆడపిల్ల ఉన్న ప్రతీ ఇల్లు ఎప్పుడు సంతోషకరం గా ఉంటుందని జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ అన్నారు.జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా...మహిళా, శిశు, దివ్యాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో.శనివారం గురుకుల పాఠశాల బాలికలలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో పాల్గొని జ్యోతి ప్రజ్వలన తో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మహేందర్ మాట్లాడుతూ..బాలికల పట్ల వివక్షతను ప్రదర్శించకుండా వారి అభ్యున్నతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.సమాజంలో బాలికల సంరక్షణ, హక్కులు, ఆరోగ్యం, విద్య, సామాజిక ఎదుగుదల మొదలైన అంశాలపై క్రమం తప్పకుండ వివిధ శాఖల అధికారులను సమన్వయము చేస్తు.. ఉజ్వల అనే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు.ఆడపిల్ల లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడడమే ఉజ్వల ప్రధాన లక్ష్యమన్నారు.ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ఉజ్వల కమిటీలను ఏర్పాటు చేసి బాలికలకు ఎదురయ్యే సమస్యలపై అవగాహన కల్పించడంతో పాటు, బాల్య వివాహాల నివారణ, పోక్సో చట్టంపై అవగాహన కల్పించడం జరుగుతుందని వివరించారు.అలాగే “బేటీ బచావో డిజిటల్ హటావో” అనే సందేశంతో బాలికలను డిజిటల్ దుర్వినియోగం నుండి రక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, ప్రతి బాలికకు విద్య అందించినప్పుడే నిజమైన సాధికారత సాధ్యమని పేర్కొన్నారు.సమాజం లో మహిళల కు, ఆడపిల్ల లకి గొప్ప హోదా ఉండాలన్నారు.మన జిల్లా లో అమ్మాయిలకె చదువు మీద ఎక్కువ ఆసక్తి ఉందని... ఇలాగే తల్లిదండ్రులు ప్రోత్సాహం ఇవ్వాలన్నారుఒక్క చదువులోనే కాక క్రీడల్లో, ఎన్సిసి , సాంస్కృతిక కార్యక్రమాలలో ఆడపిల్లలు భాగస్వామ్యం అయ్యేల తల్లిదండ్రులు, ఉపాధ్యయులు దోహద పడాలన్నారు వారికి సరైన నైపుణ్యలను అందిస్తే.. ఆకాశమే హద్దు గా వారి భవిష్యత్ సాగుతుందన్నారు సమాజంలో మహిళలు, ఆడపిల్ల ల మీద ఉండే సాంఘిక వివక్ష ను అరికట్టి... వారిప్రాధాన్యత గురించి అవగాహన పెంచడానికి అందరూ కృషి చేయాలన్నారు.డి డబ్ల్యూ ఓ హేమ భార్గవి మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలు, పిల్లల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. మహిళలు, పిల్లలు ఎదుర్కొనే సమస్యలను ఇంటి నుంచే ఆన్‌లైన్ ద్వారా పోలీసులకు ఫిర్యాదు చేసే సౌకర్యాన్ని తెలంగాణ పోలీస్ శాఖ అందుబాటులోకి తీసుకువచ్చిందని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిహెచ్ఈడబ్ల్యూ సిబ్బంది, చైల్డ్ లైన్ సిబ్బంది, బాలికలు మరియు ఇతర లైన్ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు



# రజక్ పల్లిలో గ్రామసభ..

**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండల పరిధిలోని రజాక్ పల్లి గ్రామంలో శనివారం గ్రామ సర్పంచ్ కనకరాజు ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ గ్రామసభలో గ్రామంలో మహిళా భవనం, సీసీ కెమెరాలు, పారిశుద్ధం, తాగునీటి సమస్య, వీధి బల్బుల గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రమేష్, కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయాన్ని అందించిన డాక్టర్ మోహన్ నాయక్..

**రామాయంపేట మేజర్ న్యూస్**



నిజాంపేట మండల పరిధిలోని వెంకటాపూర్ (కె) గ్రామానికి చెందిన కాసా లక్ష్మీ అనారోగ్యంతో మరణించడం జరిగింది.ఇట్టి విషయాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకుడు లీలా గ్రూప్ చైర్మన్ మీనాక్షి డాక్టర్ మోహన్ నాయక్, తెలియజేయగా శనివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 5 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముత్యాల సరిత మధుసూదన్ రెడ్డి,వార్డు మెంబర్ కుర్మామహి,స్వామి, ఆంజనేయులు,రాజు, నాయకులు భాస్కర్ గౌడ్,ఎల్లా గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య శిబిరానికి అపూర్వ స్పందన

## ఐదో వార్డులో ప్రారంభించిన.. టీపీసీసీ కార్యదర్శి సుప్రభాత్.



**రామాయంపేట మేజర్ న్యూస్**

రామాయంపేట పట్టణంలోని ఐదో వార్డులో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. శనివారం నాడు టిపిసిసి కార్యదర్శి సుప్రభాత రావు ప్రారంభించగా..180 మంది పరీక్షలు చేయించుకున్నారు. మేడ్చల్ మెడిసిటీ వైద్యులు చేరుకొని షుగర్,బిపి పరీక్షలు జరిపిన మీదట కావాల్సిన మందులను ఉచితంగా అందజేశారు. అలాగే వివిధ రకాల సర్జరీల కోసం 35 మందిని వైద్యులు ఎంపిక చేశారు. వీరిని రెండు మూడు రోజుల్లో ఆసుపత్రి వాహనంలో తీసుకెళ్తారు.ఈ సందర్భంగా ఐదో వార్డు అభ్యర్థిని చౌదరి చరిత మాట్లాడుతూ పేదల ఆరోగ్యం కోసం హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీనిలో వివిధ రకాల వ్యాధులకు సంబంధించి ఉచితంగా పరీక్షలు నిర్వహించడమే కాదు విలువైన టాబ్లెట్లు రోగులకు అందజేసినట్లు పేర్కొన్నారు.సుప్రభాత్ రావు మాట్లాడుతూ ప్రతి మూడు మాసాలకు ఒక మారు 5వ వార్డులో ఉచిత ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్లాడి వెంకటి, పోచమ్మల అశ్విని శ్రీనివాస్, వినయ్ సాగర్,దోమకొండ యాదగిరి లతో పాటు రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి, జిల్లా సభ్యులు లక్ష్మణ్ యాదవ్ ,హెల్త్ క్యాంపుల నిర్వహకులు దామోదర్ రావు లు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన ఎంపీడీవో రాజిరెడ్డి...

**రామాయంపేట మేజర్ న్యూస్**



నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్నటువంటి ఇందిరమ్మ ఇండ్లను శనివారం ఎంపీడీవో రాజిరెడ్డి పరిశీలించారు. లబ్ధిదారులు త్వరత గతిన ఇండ్ల నిర్మాణ పనులు పూర్తి చేయాలన్నారు. ఇండ్ల నిర్మాణం చేస్తున్నటువంటి లబ్ధిదారులకు నేరుగా వారి ఖాతాలో డబ్బులు జమ చేయడం జరుగుతుందని. ఇల్లు లేని నిరుపేదలకు రెండో విడత లో ఇల్లు కట్టుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీఓ వెంకట నరసింహారెడ్డి,నాతి అంజమ్మ లక్ష్మా గౌడ్,ఉపసర్పంచ్ దేవరాజు, కార్యదర్శి మమత, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాలికల దినోత్సవం..

**టేక్మాల్ సూర్య మేజర్ న్యూస్**

మండల పరిధిలో ఉన్న బొడ్మాట్ పల్లి గ్రామం లో నేడు ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ ప్రథమ పౌరుడుతలారి అవినాష్ కుమార్ హాజరై ఆడపిల్ల, ఇంటికి దీపం...సమాజానికి వెలుగు.. దేశానికి చుక్కాని...అని కొనియాడారు.ఆడపిల్లల బంగారు భవిష్యత్ కోసం ప్రతి ఒక్కరు తోడ్పడాలన్నారు. అంగన్వాడి టీచర్ దీపిక మాట్లాడుతూ బాలిక సంరక్షణ, రక్షణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని, బేటి బచావో బేటి పడావో, కిశోర వికాసం, కేజీబీవీ పాఠశాలలో, అంగన్వాడి సెంటర్ ద్వారా పౌష్టికాహారాన్ని అందజేసి, సంక్షేమ పథకాల ద్వారా బాలికల అభివృద్ధికి తోడ్పడుతున్నాయి. అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తలారి అవినాష్ కుమార్, అంగన్వాడీ టీచర్లు లక్ష్మి,దీపిక హెల్పర్ గడ్డం అమల, గ్రామస్తులు చిన్నారులు పాల్గొన్నారు..

# చల్మెడ శ్రీ తిరుమల స్వామి జాతరకు ఆహ్వానం..

**రామాయంపేట మేజర్ న్యూస్**



నిజాంపేటమండల పరిధిలోని చల్మెడ గ్రామంలో తిరుమల స్వామి జాతర బ్రహ్మోత్సవాలు స్వామివారి కల్యాణ మహోత్సవానికి హాజరుకావాలని బీజేపీపార్టీ అభ్యర్థి నిజాంపేట మండల మాజీ జడ్పీటీసీ పంజా విజయ్ కుమార్,కు చల్మెడ గ్రామ బీజేపీ కార్యకర్తలు ఆహ్వాన పత్రికను అందించారు.ఈ కార్యక్రమంలో నిజాంపేట గ్రామ సర్పంచ్ చల్మేటి నరేందర్,మండల ప్రధాన కార్యదర్శులు మహంకాళి నరేష్,దొంతర బోయిన శ్రీకాంత్, బూత్ అధ్యక్షులు సందీప్ గౌడ్,మధు,మహేష్, రమేష్, ప్రవీణ్,తదితరులు పాల్గొన్నారు.

# రహదారి నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలి..

## పేట ఎస్సై ప్రవీణ్ రెడ్డి...

**పెద్ద శంకరంపేట్. మేజర్ న్యూస్**



రహదారి నిబంధనలు తప్పనిసరిగా ప్రతి ఒక్కరు పాటించాలని పెద్ద శంకరంపేట ఎస్సై ప్రవీణ్ రెడ్డి అన్నారు. శనివారం పెద్ద శంకరంపేట మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామంలో రహదారి భద్రత మాస ఉత్సవాలలో భాగంగా ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. వాహనాలు నడిపి సమయంలో జాగ్రత్తలు పాటించాలని వివరించారు. వాహనాలకు సంబంధించిన ధ్రువపత్రాలు వారికి సంబంధించిన లైసెన్సులు. ద్విచక్ర వాహనాలు నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించారని తదితర అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పేట ఏఎస్ఐ చంద్రమోహన్. సర్పంచ్ రాజేశ్వరి సుభాష్. ఉప సర్పంచ్ మంజుల సిద్ధిరాములు. ఎన్ హెచ్ ఏ ఐ సిబ్బంది అధిక సంఖ్యలో గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు..

# పేట లో జాతీయ బాలిక దినోత్సవం వేడుకలు.

**పెద్ద శంకరంపేట్. మేజర్ న్యూస్**



జాతీయ బాలికల దినోత్సవం పురస్కరించుకొని పెద్ద శంకరంపేటలోని పూసల గల్లి అంగన్వాడి కేంద్రంలో శనివారం బాలికల దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పెద్ద శంకరంపేట ఉపసర్పంచ్ రాజు గౌడ్ చేతుల మీదుగా చిన్నారులకు పలకలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ సరళ అధిక సంఖ్యలో మహిళలు చిన్నారులు పాల్గొన్నారు..

# జాతరలో భక్తులకు త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు..

**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేటమండలం చల్మెడ గ్రామంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ తిరుమల స్వామి బ్రహ్మోత్సవాలు జాతర సందర్భంగా వచ్చిన భక్తులకు త్రాగునీటి ఏర్పాట్లను ఆలయ కమిటీ చైర్మన్ రాంరెడ్డి,మిషన్ భగీరథ ఏఈ బిక్షపతి, లు పరిశీలించారు.త్రాగునీటి విషయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా నిరంతరం త్రాగునీటి సరఫరాను మిషన్ భగీరథ జిల్లాఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సంపత్ కుమార్,గ్రిడ్డు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పల్లవి, ఆదేశాల మేరకు నిరంతరంగా త్రాగునీరు అందిస్తామన్నారు. జాతరకు వచ్చిన భక్తులు తాగునీటి సౌకర్యాన్ని సద్వినియం చేసుకోవాలని కోరారు.



# గ్రామంలో వీధిలైట్లు ఏర్పాటు

**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేటమండల పరిధిలో షౌకత్ పల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ పాలకవర్గ ఆధ్వర్యంలో గ్రామంలో ఐమాక్స్ వీధి లైట్ల ను వేయించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మడావత్ సునీత మాట్లాడుతూ.. నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీకి గ్రామస్తుల సహకారంతో గ్రామాభివృద్ధి చేసుకుంటామని తెలిపారు. గ్రామ ప్రజలు కూడా గ్రామాభివృద్ధికి సహకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సూరారాములు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు నిజాలు తెలియాలి

## వాస్తవాలు తీసుకెళ్లే వ్యూహంపై ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో కేసీఆర్ తో కేటీఆర్ భేటీ



**మర్కుక్ మేజర్ న్యూస్:**

మర్కుక్ మండలం ఎర్రవల్లిలోని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయ క్షేత్రానికి శనివారం బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ చేరుకున్నారు. శుక్రవారం సిట్ ముందు ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై విచారణకు హాజరైన అనంతరం, రాజకీయ పరిస్థితులపై కేసీఆర్‌తో కేటీఆర్ భేటీ అయినట్లు పార్టీ వర్గాల సమాచారం. రానున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఫోన్ ట్యాపింగ్ కేసు రాజకీయంగా ప్రభావం చూపకుండా వ్యూహాత్మకంగా వ్యవహరించాల్సిన అంశాలపై చర్చించినట్లు తెలుస్తోంది. ఈ వివాదాన్ని ఆసరాగా చేసుకుని కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ లబ్ధి పొందే ప్రయత్నం చేస్తోందని, దానికి తగిన ప్రతిస్పందన ఎలా ఇవ్వాలన్న దానిపై లోతైన సమీక్ష జరిగినట్లు సమాచారం. అలాగే పార్టీ శ్రేణుల్లో ఎలాంటి అయోమయం లేకుండా స్పష్టమైన దిశానిర్దేశం ఇవ్వాల్సిన అవసరంపై కూడా ఇద్దరూ చర్చించినట్లు తెలిసింది. ఈ భేటీ బీఆర్ఎస్ రాజకీయ వ్యూహాలకు కీలకంగా మారిందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

# రాష్ట్ర స్థాయి పోటీలలో రెండో స్థానంలో నిలిచిన గట్లమల్యాల



**మేజర్ న్యూస్,నంగునూరు:-**

రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ క్రీడా పోటీల్లో సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం గట్లమల్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయిలో రెండోస్థానం పొందారు. భారతీయ పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో 17 ఏళ్ల లోపు రాష్ట్ర స్థాయి 69 వ ఎస్జీఎఫ్ సాఫ్ట్ బాల్ పోటీలు ఈ నెల 21 వ తేదీ నుంచి 23 వ తేదీ వరకు నిజామాబాద్ లో జరిగాయి. ఈ పోటీలలో గట్లమల్యాల విద్యార్థులు బి.ఈశ్వరి, ఎం.వైష్ణవి, డి.అను, బి.హరిని ప్రియ, బి షణ్ముఖ ప్రియ, ఎస్.కిరణ్వి ఉమ్మడి మెదక్ జిల్లా తరపున ఆడారు. ఉమ్మడి మెదక్ జిల్లా జట్టు మొత్తం అయిదు మ్యాచ్ లు ఆడింది. ఆడిన మ్యాచ్ లోనూ గట్లమల్యాల విద్యార్థులు చూపిన ప్రతిభ వల్ల విజయం సాధించింది. క్వార్టర్ ఫైనల్ విభాగంలో మహబూబ్ నగర్ పై, సెమీ ఫైనల్ లో ఆదిలాబాద్ పై విజయం సాధించి ఫైనల్ కు చేరింది. ఫైనల్లో నిజామాబాద్ జట్టుతో తలపడి రెండవ స్థానం దక్కించుకుంది. ఈ పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచిన గట్లమల్యాల విద్యార్థులు బి.ఈశ్వరి, ఎం.వైష్ణవి, డి.అను, బి.హరిని ప్రియ, బి షణ్ముఖ ప్రియ, ఎస్.కిరణ్విలను, వీరికి సాఫ్ట బాల్ క్రీడలో శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయుడు దర్శనాల రాజ్ కుమార్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాదాసు రమేశ్, గ్రామ సర్పంచ్ ఇంగ నరేశ్, ఉప సర్పంచ్ తిప్పని శ్రీనివాస్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ బానోతు సరోజిని తదితరులు అభినందించారు.

# రాణే మద్రాస్ లిమిటెడ్ సేవా కార్యక్రమం

**గజ్వేల్, మేజర్ న్యూస్ :**

రాణే మద్రాస్ లిమిటెడ్ బిసిడి ప్రజ్ఞాపూర్ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా దాతర్పల్లి గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాలకు సుమారు రూ.70 వేల విలువగల 10 స్కూల్ డెస్క్‌లను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ దివ్య రాజ్ కుమార్ మాట్లాడుతూ... రాణే (మద్రాస్) లిమిటెడ్ సంస్థ విద్యారంగానికి అందిస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపడితే విద్యార్థులు చదువులపై మరింత శ్రద్ధ చూపి ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కంపెనీ హెచ్ఆర్ మేనేజర్ వీరభద్రయ్య మాట్లాడుతూ... విద్యార్థులకు సరైన మౌలిక వసతులు కల్పించడం ద్వారా వారి విద్యాభివృద్ధికి తోడ్పడవచ్చని తెలిపారు. భవిష్యత్తులో కూడా సంస్థ తరపున మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు. పాఠశాల హెడ్‌మాస్టర్ జీవన్ రెడ్డి మాట్లాడుతూ కంపెనీ చేస్తున్న సేవలను కొనియాడుతూ ఇలాంటి కార్యక్రమాలు కొనసాగించాలని కోరారు. ఈ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మరింత నాణ్యమైన విద్య అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జనరల్ సెక్రటరీ ఎన్. వేణుగోపాల్, హెచ్ఆర్ డిప్యూటీ మేనేజర్ కె. సురేందర్ రెడ్డి, హెచ్ఆర్ ఎగ్జిక్యూటివ్ వై. వేణు కుమార్, యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ బి. స్వామి, కె. రాజగోపాల్, గ్రామ ఉప సర్పంచి నాగలక్ష్మి అరవింద్, పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి....

**మద్దూర్/మేజర్ న్యూస్....**




ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మద్దూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కే శ్రీనివాస్ అన్నారు. శనివారం మద్దూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. జూనియర్ కళాశాల నుండి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ తీసి మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మద్దూరు గ్రామ సర్పంచ్ దామెర మల్లేశం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్రీనివాస్, అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ పంపిణీ



**గజ్వేల్, మేజర్ న్యూస్ :**

గజ్వేల్ మండల పరిధిలోని కొడకండ్ల గ్రామ ప్రాథమిక పాఠశాలలో ఎంబిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మదునాల శ్రీనివాస్ అధ్యక్షతన జరగగా, ఎంబిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముంద్రాతి లక్ష్మి కొండయ్య తమ తల్లిదండ్రులు ముంద్రాతి బుచ్చమ్మ, రామయ్య జ్ఞాపకార్థంగా మొత్తం 85 మంది విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మదునాల శ్రీనివాస్ మాట్లాడుతూ... లక్ష్మి కొండయ్య ఇప్పటికే అనేక సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ప్రజల మన్ననలు పొందుతున్నారని తెలిపారు. విద్యార్థుల శారీరక, మానసిక వికాసానికి క్రీడలు ఎంతో అవసరమని, అలాంటి క్రీడలను ప్రోత్సహించేలా స్పోర్ట్స్ డ్రెస్‌ల పంపిణీ చేయడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. అలాగే పాఠశాల అవసరాలను గుర్తించి ఎలక్ట్రిక్ బెల్‌ను దూలం నరసింహులు గౌడ్ పాఠశాలకు అందజేయడం అభినందనీయమని తెలిపారు. ఎంబీఆర్ ఫౌండేషన్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విద్యార్థి సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ కళ్యాణి, సర్పంచ్ లక్ష్మి కొండయ్య, ఉప సర్పంచ్ జ్యోతి నరసింహులు, వార్డు సభ్యులు ప్రవీణ్, కరుణాకర్, విలాస్, శేఖర్, కేటీపి అధ్యక్షులు రాములు, సభ్యులు వెంకట్ కిరణ్, హనుమాన్ దాస్, శ్రీశైలం, ఉపాధ్యాయులు రహేళ్ల, కల్పన, సాధన, సాయి ప్రియ, అంగన్వాడీ టీచర్ రమ, అంజి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన సర్పంచ్

**మద్దూర్/మేజర్ న్యూస్....**

మండలంలోని నర్సాయపల్లి గ్రామ శివారు పిట్టలగూడెం లో ఉన్న యుపిఎస్ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని మద్దూరు సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు. నర్సాయ పల్లి సర్పంచ్ శనిగరం సత్యనారాయణ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పాఠశాలలో విద్యార్థులకువిద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని నిర్వాహకులను కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భాస్కర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కాటం శ్రీనివాస్, వార్డు సభ్యులు రాగుల బాల్ నర్సయ్య, గ్రామస్తులు తుమ్మల కిషన్, రవి,ఆనంద్, సుధాకర్, ఉన్నారు

# బై పాస్ రోడ్ విస్తరణ పనులలో భాగంగా స్వయంగా కూల్చివేతలు పర్యవేక్షించిన జగ్గారెడ్డి



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

సంగారెడ్డి బై పాస్ రోడ్ విస్తరణ పనులు గత రెండు రోజులుగా చురుకుగా కొనసాగుతున్నాయి. శనివారం సాయంత్రం జగ్గారెడ్డి స్వయంగా విస్తరణ పనులను పర్యవేక్షించారు. సంగారెడ్డి బై పాస్ రోడ్ విస్తరణ లో భాగంగా ఆర్ అండ్ బి గెస్ట్ హౌజ్ నుండి బసవేశ్వర విగ్రహం వరకు రోడ్ వెడల్పు కోసం సీఎం రేవంత్ రెడ్డి కి లెటర్ ఇవ్వడం జరిగిందని, సీఎం రేవంత్ రెడ్డి రూ. 12 కోట్ల నిధులను మంజూరు చేశారని జగ్గారెడ్డి వివరించారు. పనులు ప్రారంభమయ్యాయి. అందులో భాగంగా శనివారం అర్అండ్ బి ప్రహారీ గోడ, ఆర్డీవో ఇల్లు ను ప్రజల కోసం రోడ్ విస్తరణ లో భాగంగా జగ్గారెడ్డి దగ్గరుండి కూల్చివేయించారు. ఈ రోడ్ విస్తరణ పూర్తయితే ప్రశాంత్ నగర్ కాలనీ, ఇందిరా కాలనీ, విజయ్ నగర్ కాలని, డ్రైవర్స్ అసోసియేషన్ కాలనీ, బాలాజీ నగర్ కాలనీ, రెవెన్యూ కాలనీ, బ్యాంకర్స్ కాలనీ, అయ్యప్ప కాలనీ, ఆర్డినెన్సు ఫ్యాక్టరీ కాలనీ ప్రజలకు సౌకర్యంగా ఉంటుంది. అదే విధంగా కొత్త బస్టాండ్ నుండి ఐబి మీదుగా బసవేశ్వర చౌరస్తా, కొండాపూర్, సదాశివపేట కు వెళ్ళే వాహనదారుల కు ట్రాఫిక్ ఇబ్బందులు తప్పుతాయని జగ్గారెడ్డి తెలిపారు. బై పాస్ రోడ్ విస్తరణ లో కేవలం ప్రభుత్వానికి సంబంధించిన నిర్మాణా లే ఉన్నాయి. వాటిని మాత్రమే కుల్చివేస్తున్నామని జగ్గారెడ్డి వివరించారు. ప్రైవేట్ వ్యక్తుల ఆస్తుల ను రోడ్ విస్తరణ లో భాగంగా కుల్చివెయ్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో హెచ్ఎండిఎ, మున్సిపల్ , విద్యుత్ అధికారుల తో పాటు పిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిషన్, నాయకులు బొంగుల రవి, రఘు గౌడ్, జార్జ్, కూన సంతోష్, కిరణ్ గౌడ్, శాంతి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

సంగారెడ్డి లోని ఈలింగ్ ట్రీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం సోమవారం రెండు రోజులు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ నిఖిత తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని ఆమె అన్నారు.

## జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా సన్మానం

**రేగోడు మేజర్ న్యూస్:**



జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా అంగన్వాడీల ఆధ్వర్యంలో శనివారం రేగోడు మండలంలోని ఆర్ ఇటిక్యాల లో ఐసిడిఎస్ సూపర్వైజర్ తేజస్విని, అంగన్వాడి టీచర్లు గ్రామానికి చెందిన మహేశ్వరి తనయ స్వాతి బిందు ను ప్రోత్సహించి విదేశాల్లో ఎంబిబిఎస్ చదువును చదివిస్తున్న మహేశ్వరీని బాలికల దినోత్సవం సందర్భంగా శాల్వాలతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ తేజస్విని, సర్పంచ్ అపర్ణ, కార్యదర్శి సోనేశ్వర్, అంగన్వాడి టీచర్లు నిర్మల,చంద్రకళ, లలితా బాయ్ తదితరులు పాల్గొన్నారు.

## మితిమీరిన వేగం అత్యంత ప్రమాదకరం..

### -సీఐ శ్రీను




**బెజ్జంకి,మేజర్ న్యూస్:**

మితిమీరిన వేగంతో వాహనాలు నడిపి ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దని రూరల్ సీఐ శ్రీను సూచించారు.ఎస్సై బోయిని సౌజన్య ఆధ్వర్యంలో శనివారం బెజ్జంకి శివారులోని ఆదర్శ విద్యాలయంలో"అరైవ్ అలైవ్ "రోడ్డు భద్రత కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.సీఐ శ్రీను హాజరై విద్యార్థులకు రోడ్డు భద్రత,ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ కచ్చితంగా ధరించాలని,అలాగే కారు నడిపేవారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని,మైనర్లు వాహనాలు నడపరాదని,మద్యం సేవించి వాహనాలు నడిపితే రూ. 10 వేల జరిమానా,రెండవసారి పట్టుబడితే జైలు శిక్ష ఉంటుందని హెచ్చరించారు.వాహనం నడిపే ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలన్నారు.యువత వేగంగా వాహనాలు నడిపేటప్పుడు తల్లిదండ్రులను గుర్తు చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు.కార్యక్రమంలో ఆదర్శ విద్యాలయ ప్రధానోపాధ్యాయురాలు సంగీత,ఉపాధ్యాయ బృందం, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మోడల్ పాఠశాలలో మాక్ ఎలక్షన్స్ నిర్వహించిన విద్యార్థులు.

**పెద్ద శంకరంపేట్. మేజర్ న్యూస్**




పెద్ద శంకర్పేటలోని మోడల్ పాఠశాలలో శనివారం విద్యార్థులు మాక్ ఎలక్షన్స్ ద్వారా మాక్ పోలింగ్ నిర్వహించారు. విద్యార్థులు ఎన్నికలు జరిగే విధానాన్ని ఎన్నికల అధికారులు. ఏజెంట్లు గా కూర్చుని ఎన్నికలను నిర్వహించారు. విద్యార్థులు బ్యాలెట్ బాక్స్ ఉపయోగించుకొని ఎన్నికలలో ఓటు హక్కు ఎలా వినియోగించుకుంటారు అలా ఓటును వేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ శ్రీలత ఉపాధ్యాయ బృందం పర్యవేక్షించారు.

## ఎల్లంపల్లి గ్రామంలో సర్పంచ్ ఉప్పరి మమత నవీన్ అధ్యక్షతన గ్రామసభ

ఎల్లంపల్లి గ్రామంలో గ్రామసభ శనివారం నిర్వహించారు గ్రామ పలు అభివృద్ధి పనులపై చర్చిస్తూ నర్సరీ పారిశుధ్యం డ్రైన్స్ క్లీనింగ్ గ్రామ మహిళా సమాఖ్య బిల్డింగ్ గురించి చర్చించడం సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్స్ డైరెక్టర్స్ గ్రామ సభ్యులందరు పాల్గొనడం జరిగింది

## మంత్రిని కలిసిన కోరంపల్లి నూతన కార్యవర్గం సర్పంచ్ ఉపసర్పంచ్

**టేక్మాల్ సూర్య మేజర్ న్యూస్**



కోరంపల్లి నూతన కార్యవర్గం సర్పంచ్ ఉప సర్పంచ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనసింహ ను శనివారం సంగారెడ్డి తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది అదేవిధంగా మంత్రి నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలుపుతూ గ్రామ అభివృద్ధికి సహకరించి అభివృద్ధి పథంలో తీసుకువెళ్లాలని నూతన కార్యవర్గానికి తెలపడం జరిగింది సర్పంచ్ లక్ష్మీ ప్రసన్న వినీత్ కుమార్. ఉప సర్పంచ్ నాగరాజు. వార్డ్ నెంబర్లు కృష్ణ .కేశయ్య .పద్మ వెంకటమ్మ. సత్యమ్మ. జిల్లా ఆర్టిఏ నెంబర్ మల్లారెడ్డి. గ్రామ సీనియర్ నాయకులు విట్టల్. కృష్ణమూర్తి. పరమేశ్వర్. దుర్గేష్. భూషణం. సాయిలు యాదయ్య. కొమురయ్య గ్రామ పెద్దలు కలవడం జరిగింది

## సొంత నిధులతో రోడ్డు వేయించిన వంశి యాదవ్

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

సంగారెడ్డి లోని కల్వకుంట ఏడవ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంశి యాదవ్ కల్వకుంట నుండి నాల్సబ్ గడ్డ వరకు తన సొంత నిధులతో రోడ్డు వేయించారు. వాహనాలు నడిపించడానికి ఇబ్బందిగా ఉన్న రోడ్డును శనివారం అందుబాటులోకి తీసుకొచ్చారు.

